నేడు మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన

ప్రజాశక్తి-పిఠాపురం

నేడు పిఠాపురంలో పలు కార్యక్రమాల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొననున్నారు. పట్టణంలోని నూకాలమ్మ గుడి వీధిలో ఉన్న రేషన్ డిపోలో మంత్రి నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నారు. శ్రీసకలేశ్వర స్వామి వారి దేవ స్థానంలో మండపానికి శంఖుస్థాపన చేస్తారు. ఎఫ్‌కె.పాలెం జంక్షన్ వద్ద పిల్లా శ్రీధర్ పెట్రోల్ బంకును ప్రారంభిస్తారు. అనంతరం గోకులం హోటల్‌లో ముఖ్య నేతలతో సమావేశం నిర్వహిస్తారు. మహారాజా వారధి (చిత్రాడ బ్రిడ్జి) వద్ద వున్న పిఠాపురం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు.

మాది పేదల ప్రభుత్వం

- జూన్‌లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం
- ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజావేదికకు హాజరైన ప్రజలు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమలాపురం, కాట్రేనికోన, ముమ్మిడివరం

తమది పేదల ప్రభుత్వమని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక సభలో ఆయన పాల్గొన్నారు. ఉపాధి హామీ శ్రామికురాలు రత్నమ్మ, మరియమ్మలకు స్వయంగా పింఛన్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలోనే అధిక మొత్తంలో పింఛన్లను ఇచ్చే రాష్ట్రంగా ఏపి నిలిచిందన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పెన్షన్లు పెంచుతామన్నారు. మూడు నెలల లోపు పింఛను తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తామన్నారు. వికలాంగులకు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామన్నారు. రేషన్ వద్దనుకునే వారికి డిబిటి పద్ధతిలో నగదు ఇస్తామన్నారు.

కోనసీమ ప్రజలు ఎక్కువగా రైస్ తినడం వల్ల డయాబెటిస్‌కు గురవుతున్నారన్నారు. డయాబెటిస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడని అతనికి పింఛను మంజూరు చేస్తున్నామని తెలిపారు. బిటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరఫున రూ.1.50లక్షల ఆర్థిక సాయం చేసి ఉద్యోగం ఇస్తామన్నారు. బివిసిస్ కంప్యూటర్స్ చేసిన సాయిలక్ష్మికు కూడా ఉద్యోగం ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఏడాది జూన్‌లో డిఎస్‌సి నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తామని, అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జిఒను రద్దు చేశామన్నారు. త్వరలో నియోజకవర్గానికో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్‌టి రీయింబర్స్ మెంట్‌కు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. పవర్ లూమ్‌లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని తెలిపారు. ఎస్‌సి వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించా మన్నారు. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండలి సభ్యులుగా నియమించామని తెలిపారు. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ డబ్బులు జమ చేస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్ల బకాయిలను తాము ఇచ్చామన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారని తెలిపారు. పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారన్నారు. వారు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించామన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నా మన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తామన్నారు.

మహిళల భద్రతకు శక్తి టీమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు చేపట్టామన్నారు. అధికారంలోకి రాగానే చెత్తపన్నును రద్దు చేశామన్నారు. బీచ్‌లకు మేలు జరిగేందుకు జిఒ 177ను రద్దు చేశామన్నారు. అంగన్‌వాడీ, ఆశాలకు రూ.1.50 లక్ష మేర గ్రాట్యుటీ ఇస్తున్నామన్నారు. పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.

కోనసీమలో తలసరి ఆదాయం తగ్గిందని, అభివృద్ధిలో అనంతపురం కంటే వెనుక ఉందన్నారు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టిడిపిదేనన్నారు. ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారన్నారు. బాబాయిని చంపి గుండెపోటుగా ప్రచారం చేసి తెలివితేటలు నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారన్నారు. అంబేద్కర్, ఎన్‌టిఆర్, రంగా విగ్రహాలనూ వదలకుండా విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి ఆటలు సాగనివ్వనన్నారు.

గోదావరి మృతులకు రూ.2 లక్షల చొప్పున సాయం

ఇటీవల గోదావరి స్నానానికి వెళ్లి మృతి చెందిన 8 మంది యువకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పల్లంకుర్రు, మూలపాలెం బ్రిడ్జి, ముమ్మిడివరం, కాట్రేని కూడా ఆర్ అండ్ బి రోడ్లు, గోగులంకలో వంతెన నిర్మాణం చేపడతామన్నారు. కుండలేశ్వరం ఫుడ్ బ్యాంక్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. చెయ్యేరులో సిసి రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తి చేస్తామన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో విద్యార్థినుల కోసం బిసి రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

భిక్షాటనతో ఇంజినీరింగ్ ఉద్యోగుల నిరసన

సామర్లకోటలో భిక్షాటనతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-సామర్లకోట, పెద్దాపురం

ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు శనివారం భిక్షాటనతో నిరసన చేపట్టారు. తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాలలో 25వ రోజుకు చేరింది. సమ్మె శిబిరంలో నాయకులు మాట్లాడుతూ, సాంకేతిక నిపుణత కలిగిన కార్మికులకు రూ.29,200, నాన్-టెక్నికల్ కార్మికులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని, 15 సంవత్సరాలపైగా సేవ చేసిన వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సీనియారిటీ ప్రకారం వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. యూనియన్ అధ్యక్షుడు కొండవీటి రామరాజు, ఉపాధ్యక్షుడు కృష్ణ, నాయకులు మేడిపోయిన రమణ, రత్నరాజు, రమేష్, కురుకూరి మురళీకృష్ణ, చిక్కాల నాగార్జున, ఉండపల్లి రామరాజు, సత్యనారాయణ, భూదేవి, వెంకటేశ్వరరావు, స్వామి, చంద్ర రాజేష్, వారా సన్నీ బాబు, రమణమూర్తి పాల్గొన్నారు.

పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజినీరింగ్ కార్మికులు ఉరితాళ్లు మెడకు తగిలించుకొని నిరసన వ్యక్తం చేశారు. వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ 25 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని ఇంజినీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాసిన భద్రరావు, కోనాల వెంకటరమణ, వాకాడ భాస్కరరావు, ఒ.సోనియా, సూర్య ప్రకాష్, పి.ప్రశాంత్, పచ్చిపాల శ్రీను, అయ్యప్ప స్వామి, శంకర్, సత్తిరాజు, బొమ్మన రవికుమార్, గజ్జ సతీష్, దేశెట్టి రాజు, మలిసెట్టి వీరభద్రరావు, నాలం శివకుమార్ పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని ఐక్యంగా ఎదుర్కోవాలి

మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తాళ్లరేవు

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని దేశం అంతా ఐక్యంగా ఎదుర్కోవాలని పలువురు పిలుపు ఇచ్చారు. మత సామరస్యం, దేశ సమగ్రత కోసం సిపిఎం దేశవ్యాప్త సమైక్యతా యాత్రలో భాగంగా శనివారం తాళ్లరేవులో సదస్సు, ర్యాలీ నిర్వహించారు. స్థానిక విజ్ఞాన ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సదస్సులో ఆ పార్టీ మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. కాశ్మీర్‌లోని పెహల్గామ్ ప్రాంతంలో ముష్కరులు తుపాకులతో దాడి చేసి 28 మంది ప్రాణాలు తీయటం దారుణం అన్నారు. ఇలాంటి సంఘటనలను దేశమంతా ముఖ్త కంఠంతో వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. మన పాలకులు ఉగ్రవాదం వ్యతిరేక పోరు పేరిట దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం అభ్యంతరకరమన్నారు. ఈ సందర్భంగా మత విభజనకు తీసుకువచ్చే కుట్రలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వల్లు రాజబాబు, దుప్పి అదృష్టదీపుడు, వడ్డి ఏడుకొండలు, అత్తిలి బాబూరావు, విప్పర్తి శ్రీనివాసరావు, పులపకూర గోపాలకృష్ణ, గోడి భాస్కరరావు, నామాడి తణుకులమ్మ, నామాడి కృష్ణవేణి పాల్గొన్నారు.

కట్టడాలను పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణతేజ

సత్యదేవుని దర్శించుకున్న పిఆర్ కమిషనర్

ప్రజాశక్తి-శంఖవరం

రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ కుటుంబ సమేతంగా శనివారం సత్యదేవుని దర్శించుకున్నారు. ఇఒ వీర్ల సుబ్బారావు ఆలయ లాంఛనాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణ తేజ గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆటో నగర్, ఫిష్ మార్కెట్, పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ రవికుమార్, డ్వామా పీడీ వెంకటలక్ష్మి, డిఎల్‌పిఒ బాలమణి, శంకవరం ఎంపిడిఒ ప్రసాద్, గ్రామ సర్పంచ్ కుమార్ రాజా, కార్యదర్శి చక్రవర్తి పాల్గొన్నారు.

నటుడు రాజీవ్ కనకాల పూజలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల కార్యసిద్ధి హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని దుర్గాడలో శనివారం బాలసుబ్రమణ్య స్వామినిరాజీవ్ కనకాల దర్శించుకున్నారు. ఆయన వెంట వేద పండితులు డి.కవి కిరణ్, డి.సుబ్బారావు, స్టింగ్ వినోద్, ఆకుల వీరబాబు, డి.శాస్త్రి, ఆకుల రామకృష్ణ ఉన్నారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి -కరప, తుని, పిఠాపురం

ఉపాధి హామీ వేతనదారులకు బకాయిలను చెల్లించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం ఉపాధి హామీ కూలీలనుకలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. బకాయి డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. వామపక్ష పార్టీల కృషి వల్ల ఉపాధి పథకం యుపిఎ ప్రభుత్వం హయాంలో వచ్చిందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత శ్రామికులదేనన్నారు. జూన్ 9న ఉపాధి పథకం కార్మికుల సమస్యలపై ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కరపలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎం.రాజశేఖర్

తుని రూరల్ ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎంపిడిఒ సాయి నవీన్‌కు సిపిఎం నాయకుడు నక్కల శ్రీనివాస్ శనివారం వినతిపత్రం అందజేశారు. 8 వారాల బకాయి డబ్బులు విడుదల చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

పిఠాపురం ఉపాధి హామీ వేతనాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని జములపల్లి, పి.తిమ్మాపురం, పి.రాయవరం గ్రామాల్లో ఉపాధి కార్మికులను శనివారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా కూలీల నోటితోనే ఈ చట్టం మాకు వద్దు అని చెప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలల తరబడి వేతన బకాయిలు విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే ఉపాధి బకాయిలు వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలలని, పనిదినాలు 200 రోజులు పెంచాలని, కూలి రేట్లు రూ.600 పెంచాలని డిమాండ్ చేశారు.

పిఠాపురంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కెఎస్.శ్రీనివాస్

తాగునీటి కోసం అధికారుల నిలదీత

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణ పరిధిలోని ప్రజలకు రక్షిత తాగు నీరు అందించాలని కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలో రూ.3 కోట్లతో పనులు చేపడుతున్నందుకు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, జగ్గయ్య చెరువు కాలనీలో అభివృద్ధి పనులకు రూ.50 లక్షలు మంజూరు చేసినందుకు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కౌన్సిలర్ తలిశెట్టి వెంకటేశ్వరరావు కతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్లు సూరవరపు సుజాత, రాయుడు శ్రీనుబాబులు మాట్లాడుతూ 29వ వార్డు, డ్రైవర్స్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని కోరినా ఇప్పటి వరకూ పనులు చేపట్టలేదన్నారు. కుళాయిలు లేకుండానే పలువురికి కుళాయి పన్నులు వస్తున్నాయని, కుళాయిలు ఉన్న వారికి మాత్రం పన్నులు విధించడం లేదని, దీనిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. టిడ్కో గృహాలు ఎప్పుడు అప్పగిస్తారని అల్లవరపు నగేష్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనరు కనకారావు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు

కార్టూ'నిజం'



పలుచోట్ల సామాజిక పింఛన్ల పంపిణీ

పలుచోట్ల ప్రజాప్రతినిధులు శనివారం సామాజికి పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ టిడిపి నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంత లక్ష్మి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. వలసపాకల, వాకలపూడి, గైగోలుపాడు, పి.వెంకటాపురం, రమణయ్యపేటలో పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాతపూడి రామకృష్ణ, ఏడుకొండలు, చల్మాజీ, సూరిబాబు, వీరబాబు, పాలిక సతీష్, సీతారామయ్య, బుంగా సింహాద్రి, పంపన కన్నారావు, మహేష్, బొజ్జా సాంబశివరావు, శివ పాల్గొన్నారు.

సామర్లకోటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

సామర్లకోట గొంచాలలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పింఛన్లు పంపిణీ చేశారు. ముసిరెడ్డి శ్రీరాములు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీష్ మోహన్, వి.దొరబాబు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు పెదశంకర్లపూడి, ఒమ్మంగి, ఉత్తరకంచిలో ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ పింఛన్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు అమరాది వెంకట్రావు, కొమ్ముల కన్నబాబు, మంతెన శ్రీను, ఇళ్ల అప్పారావు, యాళ్ళ జగదీశ్, సుంకర సోమరాజు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

బాబూరావుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

30 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, లాయర్లుగా తయారు చేసిన ఘనత బాబూరావుకు చెందుతుందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని మామిడాడ గ్రామానికి చెందిన పసగడుగుల బాబూరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం గ్రామంలో నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు పడాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ బాబూరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జగ్గంపేట, ఏలేశ్వరం ఎంఇఒలు ఆర్.స్వామి, ఎ.అబ్బాయి, తిరుమలి సర్పంచ్ సూతి వీరప్రసాద్, వేగి రామకష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు తోలేటి సూర్యనారాయణ, కోన బాబూరావు, యుటిఎఫ్ నాయకులు జె.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

బాబూరావు దంపతులను సత్కరిస్తున్న నెహ్రూ

నల్ల రిబ్బన్లతో వైసిపి కౌన్సిలర్ల నిరసన

ప్రజాశక్తి - సామర్లకోట

మే నెలకు సంబంధించి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకపోవడంతో వైసిపి కౌన్సిలర్లు నల్ల రిబ్బన్లు ధరించి కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సైతం కౌన్సిల్ సమావేశాలు యథావిధిగా జరపగా, ఈ నెల సమావేశం నిర్వహించడంలో అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. పట్టణంలో అనేక సమస్యలు అభివద్ధి పనులకు సంబంధించి సమావేశంలో చర్చ జరగాల్సి ఉండగా వాటిని పక్కదారి పట్టించే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై కమిషనర్ స్పందించి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీ విద్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి, వైసిపి కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, సేపేని సురేష్, పాగా సురేష్ పాల్గొన్నారు.

వైసిపి కార్యవర్గంలో భానుకు స్థానం

ప్రజాశక్తి - సామర్లకోట

వైసిపి రాష్ట్ర యువజన విభాగ కమిటీలో కరణం భానుకు స్థానం లభించింది. ఈ మేరకు కరణం భానును యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా నియమించారు. పట్టణానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, కౌన్సిలర్లు భానుకు అభినందనలు తెలిపారు.

జనసేన పార్టీలో పలువురి చేరిక

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో పలువురు జనసేన పార్టీలో చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన న్యాయవాది కందుల వెంకటాచలం సహా 15 మంది జనసేన పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, తోట సుధీర్, జనసేన పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరున చలం తదితరులు

గిన్నిస్ రికార్డ్స్‌లోకి వాగ్దేవి కళాకారులు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక శ్రీవాగ్దేవి నృత్య నికేతన్ కూచిపూడి నాట్యాలయం కళాకారులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం పొందినట్లు సంస్థ కార్యదర్శి టి.తేజేశ్వరరావు తెలిపారు. 2023 డిసెంబర్‌లో హైదరాబాద్ గచ్చిబౌలి క్రీడా ప్రాంగణంలో భారత ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 4,218 మంది ఒకే వేదికపై కూచిపూడి నృత్యప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో నృత్య నికేతన్‌కు చెందిన బి.కావ్య, ఎస్.గంగా ఉమామహేశ్వరి, సిహెచ్.బాల భవిష్య, పి.వీరలక్ష్మి ప్రణతికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ బంగారు పతకాలను, ప్రశంసా పత్రాలను పంపించింది. వారిని ఆదిత్య విశ్వవిద్యాలయ విసి, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి చేతుల అభినందించారు. వారిని, శిక్షణ ఇస్తున్న కల్యాణి తేజేశ్వరరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కంప్యూటర్స్ ప్రొప్రైటర్ సిహెచ్.పవన్ కుమార్, శ్రీవాగ్దేవి నత్య నికేతన్ సెక్రటరీ టి.తేజేశ్వరరావు, డాన్స్ టీచర్ కల్యాణి పాల్గొన్నారు.

శృంగార వల్లభునికి రూ 3.34 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలో శ్రీశంగారం వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.3,34,407 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,27,080, అన్నదాన విరాళాల ద్వారా రూ.67,407, కేశఖండన ద్వారా రూ.7,600, తులాభారం ద్వారా రూ.550, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.3000, వెరసి యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు యాత్రికులకు సేవలు అందించారన్నారు.

నేరాలు ఘోరాలు

కొవ్వూరులో చోరీ

ప్రజాశక్తి- కొవ్వూరు

కొవ్వూరులోని దగ్గు వారి వీధిలో 30వ తేదీ రాత్రి నాగరాజు వెంకటరమణ అనే వృద్ధురాలి ఇంట్లో చోరీ జరిగింది. వెంకటరమణ ఒంటరిగా జీవిస్తోంది. ఈ నెల 30వ తేదీన ఎప్పటిలాగే పనులు చక్కబెట్టుకుని రాత్రి నిద్రకు ఉపక్రమించింది. తెల్లవారేసరికి బీరువాలో ఉన్న మూడు బంగారు గొలుసులు, నాలుగు ఉంగరాలు, రూ.18వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ ఆర్ సాంబమూర్తి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక జాతీయ రహదారి కలవచర్ల సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య తీవ్రగాయాలు అయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరుకు చెందిన బిక్కిన సత్య భాస్కరరావు(70) భార్య పాపాయమ్మతో కలిసి మోటార్ సైకిల్‌పై పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో శుభకార్యానికి బయలుదేరారు. మార్గమధ్యలోని కలవచర్ల సెంటర్లో విశాఖపట్నం వైపు వెలుతున్న ఐసర్ వ్యాన్ వీరు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో సత్య భాస్కరరావు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన అతని భార్య పాపాయమ్మను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రాజానగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటు తరచూ భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం. మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన పైడిశెట్టి దుర్గాభవానికి విజయవాడకు చెందిన పైడిశెట్టి వీర వెంకట దుర్గా గణేష్‌తో ఏడేళ్ల క్రితం వివాహం అయింది. వివాహ సమయంలో కట్న కానుకలతో పాటు లాంచనాలతో కాపురానికి పంపించారు. వీరి కాపురం కొన్ని సంవత్సరాలు సజావుగా సాగింది. ఇటీవల కాలంలో దుర్గా గణేష్ భార్య దుర్గభవానీని అదనపు కట్నం తేవాలంటూ ప్రతిరోజు వేధించడంతో భర్త పెట్టే బాధలు భరించలేక ఆమె శనివారం పుట్టింటికి వచ్చింది. అనంతరం ఆమె స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్ రాము తెలిపారు .

రోడ్డు ప్రమాదంలో రైతు మరణం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం 216(ఎ) జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం రైతు మృతి చెందాడు. స్థానిక ఎస్‌ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మూలస్థాన అగ్రహారానికి చెందిన తోలేటి నారాయణమూర్తి (44) గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం తన పశువులకు దాణా నిమిత్తం సైకిల్‌పై జొన్నాడ వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి దాణా బస్తాతో తన స్వగ్రామం చేరుకునే తరుణంలో జాతీయ రహదారిపై వస్తున్నాడు. ఈ క్రమంలో వెనుకగా వస్తున్న ట్రావెల్ బస్సు సైడ్ లగేజీ డిక్కి డోర్ రైతు సైకిల్‌ను ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలతో ఘటన స్థలంలోనే నారాయణమూర్తి మృతి చెందారని ఎస్‌ఐ తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగానే ఎస్‌ఐ అశోక్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించామన్నారు. మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎఎస్‌డి కళాశాలకు నాక్ గుర్తింపు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి తెలిపారు. 4వ సైకిల్‌లో జరిగిన ఈ విజిట్‌లో 2.72 స్కోరుతో కళాశాల విజయవంతంగా బి ప్లస్ గ్రేడ్‌ను సాధించిందన్నారు. ఇది 3వ సైకిల్‌లో సాధించిన బి గ్రేడ్2.37 స్కోరు కంటే అధికం అన్నారు. ఈ గ్రేడ్ నాణ్యమైన విద్యను అందించడంలో కళాశాల నిబద్ధతకు, నిరంతర అభివృద్ధి పట్ల కళాశాల అంకితభావానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.అనంతలక్ష్మి, ఎం.వసంతలక్ష్మి అభినందించారు.

ఉపాధి కార్మికులకు తాగునీరు అందించాలి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు తాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని సిఐటియు మండల కార్యదర్శి కెవివి.సత్యనారాయణ అన్నారు. శనివారం అమీనాబాద్‌లో కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆరు వారాలగా కూలీల బకాయి సొమ్మును చెల్లించలేదని, పని ప్రదేశాల్లో తాగునీరు పనిముట్లు సరఫరా సక్రమంగా అందడం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ పని చేస్తున్న కార్మికులకు తాగునీరు పనిముట్లు అందించకపోవడం అధికారుల వైఫల్యం అన్నారు. కష్టించి పని చేస్తున్న ఉపాధి కూలీలకు బకాయి బాకీలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు ఉన్నారు.

వైసిపి యూత్ వింగ్ కార్యదర్శిగా గోవింద్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వైసిపి రాష్ట్ర యూత్ వింగ్ కార్యదర్శిగా కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కార్యాలయం నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. గత రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ యువతలో మంచి పట్టు కలిగిన గోవింద్ బాబుకు పదవి లభించడం పట్ల పలువురు హర్షం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపికి పూర్వ వైభవం తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కషి చేస్తానన్నారు.

కన్నీటి గోదారి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉప్పొంగుతూ.. ఉరకలేసే గోదావరి అందం ఎవరినైనా కట్టిపడేస్తుంది. ఇలాంటి గోదావరిలో స్నానం చేయాలని, ఈత కొట్టాలని ఎవ్వరికైనా అనిపిస్తుంది. ఈత సరదా కొన్ని సార్లు ప్రాణాలను హరిస్తోంది. ఆయా కుటుంబాల్లో కన్నీరును నింపుతోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ శివారు సలాదివారి పాలెం వద్ద గౌతమి గోదావరి నదీ పాయలో ఈ నెల 26న స్నానానికి దిగి ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. 27న పి.గన్నవరం మండలం నాగులంక శివారు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోకి వచ్చే ఆచంట వద్ద మునిగి ముగ్గురు చనిపోయారు. వీరంతా 20 ఏళ్లలోపు వయస్సు వారే. రెండు రోజుల వ్యవధిలో చోటు చేసుకున్న ఈ విషాదఘటనలను ఉమ్మడి జిల్లా వాసులను మనస్తాపానికి గురిచేశాయి. తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చాయి. ఘటన జరిగిన అనంతరం అధికార యంత్రాంగం హుటాహుటిన పరుగులు తీసినా ఏ ఒక్కర్నీ రక్షించలేకపోయారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపశమనం కోసం పలువురు నదిలో స్నానాలకు దిగుతున్నారు. అయిపే ప్రవాహంపై సరైన అవగాహన లేక ఇలా ప్రమాదాలకు గురై ప్రాణాలు విడుస్తున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నా ఎక్కడా అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, యువతకు అవగాహన కల్పించడం, ఆయా ప్రాంతాల్లో నిఘా వంటివి చేపడితే చాలా వరకూ ప్రమాదాలను అరికట్టొచ్చు.

రాజకీయాల్లోకి థియేటర్లు

సినీ థియేటర్ల వ్యవహారం చినికిచిని గాలివానలా మారింది. చివరికి ఇది కూడా రాజకీయాంశంగా తెరపైకొచ్చింది. జిల్లా కేంద్రంగా మొదలైన థియేటర్ల బంద్ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో కుట్ర జరిగిందని స్వయంగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రెస్‌మీట్ పెట్టి చెప్పడం సర్వత్రా చర్చనీయాంశమైంది. బంద్ వ్యవహారంపై విచారణకు ఆదేశించామని, నివేదిక అనంతరం చర్యలుంటాయని ఆయన బహిరంగంగానే హెచ్చరించారు. ఆయన ఈ ప్రెస్‌మీట్ నిర్వహించిన మరుసటి రోజునుంచే థియేటర్లపై అధికారుల దాడులు జరిగాయి. జెసి స్థాయి అధికారి స్వయంగా ఈ దాడుల్లో పాల్గొన్నారు. చివరికి ఈ వివాదానికి అనుశ్రీ సత్యనారాయణను బాధ్యుడిని చేస్తూ జనసేన పార్టీ నుంచి బహిష్కరించారు. గత ప్రభుత్వం సినీ పరిశ్రమపై చిన్నచూపు చూసిందంటూ గగ్గోలు పెట్టిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి భిన్నంగా వ్యవహరించడంపై కార్యకర్తల్లోనే ఆందోళన కలిగిస్తుంది.

పన్నుల పెంపు కోసం సర్వే

ఎన్నికల హామీలు అమల్లో ఇప్పటికే ఘోరంగా విఫలమైన కూటమి ప్రభుత్వం పట్టణ ప్రజలపై పన్నుల మోతకు రంగం సిద్ధం చేసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు పన్నుల పెంపునకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా సర్వే చేయిస్తోంది. ఎలాంటి సమాచారం లేకుండానే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 15 శాతం మేర పన్నులను పెంచింది. ఇప్పుడు మరో 20 శాతం పన్ను పెంపునకు సిద్ధపడుతోంది. జూన్ 15 తేదీ నాటికి పట్టణాల్లోని ప్రతి ఇంటికి సర్వే చేసి, కొలతలు తీసుకుని పన్నులు పెంచేందుకు యోచిస్తోంది. గతంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసిపి ప్రభుత్వం ఇంటి పన్నులు విధించడానికి ఆస్తి విలువ ఆధారంగా పన్ను విధించే నూతన చట్టాన్ని తెచ్చింది. ఈ మేరకు జిఒ 198ను విడుదల చేసింది. ప్రజల ఆందోళన ఫలితంగా ప్రతి సంవత్సరం 15 శాతం మత్రమే పెంచుతామని నాడు ప్రభుత్వం చెప్పింది. ఆస్తి విలువ ఆధారిత విధానం రద్దు చేయాలని కోరినా గత ప్రభుత్వం మొండిగా నిరాకరించింది. కూటమి పార్టీలు ఎన్నికల్లో, మేనిఫెస్టోలో ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నుల భారాలు వేయబోమని హామీ ఇచ్చారు. కాని నేడు మాట తప్పి ప్రజలకు సమాచారం చెప్పకుండా ఏప్రిల్ నుంచి 15శాతం ఇంటి పన్ను పెంచింది. ఇంతటితో ఆగకుండా ఇప్పుడు మరో 20 శాతం తగ్గకుండా పన్నులు పెంచడానికి చూసోంది. సర్వే ద్వారా అదనంగా చిన్న గది కట్టినా, రేకుల షెడ్డు నిర్మించినా, చిరు వ్యాపారం చేసుకుంటున్నా నిబంధనల పేర ఇంటి పన్నులును మార్చేందుకు సిద్ధపడటంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

యానాం వార్తలు

ఫుట్‌బాల్ క్రీడాకారులతో మల్లాడి అభిమాన సంఘ నాయకులు

ఎంకెఆర్ ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో క్రీడాసౌకర్యాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్లాడి అభిమాన సంఘ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ పెండెం సూర్యప్రకాష్, ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి సామ్యూల్ అన్నారు. జూన్ 6న పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 62వ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జిల్లాస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ శనివారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిఐ గూటం శివగణేష్, పొలిమారి సత్యనారాయణ, ఇసుకపట్ల పాపారావు, చింతా రామకృష్ణ, చింతా వెంకన్న, వరప్రసాద్, మల్లవరపు దయ పాల్గొన్నారు.

అర్హులైన వారినే ఎంపిక చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం జిప్‌మెర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైనవారిని నర్సింగ్ ఆఫీసర్స్‌గా నియమించాలని కాంగ్రెస్ పార్టీ యానాం అధ్యక్షుడు అర్థాని దినేష్ డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన సుమారు 50 నర్సింగ్ పోస్టులను భర్తీ చేస్తున్నారన్నారు. రాత పరీక్షలో ప్రతిభసాధించినవారికి, అనుభవజ్ఞులను మాత్రమే ఎంపిక చేయాలని కోరారు. ఏవైనా అక్రమాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో విసికె పార్టీ సెక్రటరీ మెల్లం చిన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-పెద్దాపురం

పట్టణ పరిధిలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి శనివారం పరిశీలించారు. పట్టణ శివారులోని 1వ వార్డు పరిధిలోని అన్ని వీధులలో మున్సిపల్ సిబ్బంది తెల్లవారుజామున చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం మెయిన్ రోడ్డులో ఉన్న డైలీ కూరగాయల మార్కెట్‌ను పరిశీలించి చెత్త సేకరణపై వ్యాపారులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు రాత్రి సమయంలో మెయిన్ రోడ్డు, వ్యాపార ప్రాంతాలలో పారిశ ధ్య సిబ్బంది చెత్త తొలగిస్తున్నందున వారికి వ్యాపారులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఆదినారాయణ, కౌన్సిలర్ వీరరాఘవ పాల్గొన్నారు.

మెడల్స్ సాధించిన క్రీడాకారులు

ఛాంపియన్‌షిప్ రెండో స్థానంలో కాకినాడ

ప్రజాశక్తి-పిఠాపురం

రాష్ట్రస్థాయి జూనియర్స్ బాక్సింగ్ బాలికల పోటీలలో కాకినాడ జిల్లా ఆరు పతకాలు సాధించి ఓవరల్ ఛాంపియన్‌షిప్‌లో రెండో స్థానంలో నిలిచిందని కోచ్ లక్ష్మణరావు తెలిపారు. శనివారం విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలికల బాక్సింగ్ పోటీల్లో జె.ఐశ్వర్య, ఎస్.దీపిక, పి.మహాలక్ష్మి, ఎల్.లాస్య సిల్వర్ మెడల్స్, కాకడ హర్షిణి, సిహెచ్.శ్వేత హన్సిక, ఎల్.రిషిక కాంస్య పతకాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ కుమార్, ఎపి ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు కె.పద్మనాభం, ద్రోణచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు వారిని అభినందించినట్టు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా రాణించాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మహిళలు ఆర్థికంగా రాణించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ సిహెచ్ఎస్‌కె.దుర్గా దేవి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ సిహెచ్ఎస్‌కె.దుర్గాదేవి ఆధ్వర్యంలో కొండవరంలో కిశోర వికాసం వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు అనే అంశాలమీద బాలికలకు అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిర పడడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లేదా బాల్య వివాహంపై ఎవరికైనా సమాచారం తెలిసినా 1098, లేదా 112కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

చిన్ననాటి నుంచి విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని ఉపాధ్యాయుడు తాటిగడప సుబ్బారావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కావడం వల్ల మానవతా విలువలపై అవగాహన ఉండటం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నీతి కథలు, నీతి పద్యాలలో విద్యార్థులకు నిరంతరాయంగా అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగం బుల్లియ్య, వై.రాజేష్, ఎం.రామారావు, అరవింద్, ఎ.వెంకటాచారి, పి.మనోహర్, సిహెచ్.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పంట తెగుళ్లను నివారించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఆత్మ పీడీ జ్యోతిర్మయి

రైతులు పంట చేలలో తెగుళ్లు గుర్తించిన వెంటనే వ్యవసాయ శాస్త్రవేత్తల దష్టికి తీసుకువెళ్లి వారు సూచనల ద్వారా తెగుళ్లు నివారించవచ్చని ఆత్మ పీడీ వై.జ్యోతిర్మయి తెలిపారు. మండలంలోని కట్టమూరు రైతు సేవా కేంద్రంలో శనివారం రైతులతో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెద్దాపురం డిడి ఎఎఫ్‌టి సి.హరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యవంతమైన వ్యవసాయ దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సంజయ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి సుజాత, ఎఫ్‌టిసి సంజయ్, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ అస్మల్, డాక్టర్ శ్యామల, డాక్టర్ మురళీధర్, పశువైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరెడ్డి, సంజీవ్ కుమార్, ఎన్.బాబూరావు పాల్గొన్నారు.

జంతువుల పట్ల ప్రేమతో మెలగాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో మెలగాలని ప్రకృతి, జంతు ప్రేమికుడు నవీన్ నాని అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో శనివారం ఆయన విద్యార్థులకు జంతువులు, పక్షుల జీవన శైలిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం పెంచుకునే జంతువుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు నిర్ణిత సమయంలో టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి గౌరవాధ్యక్షుడు బుద్ధా శ్రీనివాస్, రొంగల అరుణ్ కుమార్, అమృత, నమ్రత, దారపురెడ్డి కష్ణ, కూనిరెడ్డి నరసింహం మూర్తి, హర్ష, సందీప్, నాని, బంగారం, సాయి, లలిత, లావణ్య, అంజలి, అనూష, జశ్విత, నేహా, రేణుక,భాషా, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అథ్లెటిక్స్ శిబిరం ముగింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాలలో మే1 నుంచి నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ వేసవి శిబిరం జూన్ 1న ముగుస్తుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టివిఎస్.రంగారావు, సెక్రటరీ కె.సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎస్‌విఎల్‌జి.వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ముగింపు సభలో జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి పాల్గొంటారన్నారు. ఈ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈ ముగింపు సభలో మెడల్స్, బహుమతులు అందజేస్తారన్నారు.

50 శాతం సబ్సిడీతో దాణా

ప్రజాశక్తి - జగ్గంపేట

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై దాణా అందిస్తోందని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం మండలంలోని ఇర్రిపాక రైతు సేవా కేంద్రం వద్ద సబ్సిడీపై రైతులకు దాణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలు రకమైన రూ.1,110 విలువ చేసే దాణాను రూ.555కే పాడి రైతులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి వినోద్, పంచాయితీ కార్యదర్శి రాజన్న రాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ వెకేషన్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: కాకినాడ
(మహారాజశ్రీ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), కాకినాడ వారి కోర్టులో సంబంధించిన కేసు)
I.P. No. 4 / 2025

Between:
Md.షరీఫ్, S/o. Md.గౌస్, జగన్నాథపురం, కాకినాడ ...పిటీషనర్
మరియు
గ్రంధి రామకృష్ణ మరియు ఆరుగురు ...రెస్పాండెంట్స్

కాకినాడ కాపురస్తులు మహమ్మద్ షరీఫ్, తండ్రి: మహమ్మద్ గౌస్ తనను ఇన్‌సాల్వెంట్ పర్సన్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో పై నెంబరు గల పిటిషన్ I.P. No.4/2025ను కాకినాడలో వెకేషన్ సివిల్ జడ్జి వారి కోర్టులో రెస్పాండెంట్లు అయిన కాకినాడ కాపురస్తులు (1) గ్రంధి రామకృష్ణ, S/o. వెంకట రామారావు, (2) శ్రీమతి ఏటూరి లోవతల్లి, W/o. వీరబాబు, (3) గంగిరి నాగేశ్వరరావు, S/o. అప్పన్న, విశాఖపట్నం కాపురస్తురాలు (4) శ్రీమతి సయ్యద్ అనీష్ సుల్తానా, W/o. షేక్ షకీల్ అహ్మద్, (5) సయ్యద్ బాజీఖాన్, S/o. తెలీదు, (6) వసంతుల ప్రతాప్ నాయుడు, S/o. సన్యాసినాయుడు మరియు (7) నీలి శ్రీనివాసరావు, S/o. తెలీదు, అనువార్లపై పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. ఈ పిటిషన్‌లో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో సదరు అభ్యంతరములను కాకినాడ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో దివి **11-07-2025** సం॥రం ఉదయం గం॥ **10.30** ని॥లకు హాజరై తెలుపుకొనవచ్చును. లేనిచో శ్రీ కోర్టువారు పై పిటిషన్‌ను పరోక్షములో తీర్మానించెదరు. కావున అందరికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)
S.K.మొహిద్దిని, S. ఏజాజుద్దిన్
న్యాయవాదులు, డో.నెం.20-4-27, మొహిద్దిన్ వీధి
కాకినాడ-533 001
కాకినాడ ది.30-05-2025
సెల్: 9440109900

వైఎస్.జగన్‌తో ఎంజికె కిషోర్ (ఫైల్ ఫొటో)

ఎంజికె.కిశోర్‌కు వైసిపి పదవి

ప్రజాశక్తి-కాకినాడ

వైసిపి రాష్ట్ర యువజన విభాగంలో కాకినాడకు చెందిన మాజీ కార్పొరేటర్ ఎంజికె.కిశోర్‌కు స్థానం లభించింది. ఈ మేరకు కిషోర్‌ను పార్టీ అదిస్థానం యువజన విభాగ కమిటీలో జాయింట్ సెక్రటరీలలో ఒకరిగా నియమించింది. కిషోర్ మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్.జగన్, మాజీ ఎంఎల్‌ఎ చంద్రశేఖరరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం, కొత్తపేట, డోర్ నెం. 2-76 కు చెందిన మట్ల సత్తిబాబు గారి భార్య మట్ల శివ లక్ష్మి కు చెందిన కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం తాలూకు డోర్ నెం. 3-80 సమీపంలో గల చ॥గ॥లు 97 లు నివేశన స్థలం నా పేరు మీద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1677/2011, ది. 30-5-2025వ తేదీన చేబ్రోలు నుండి పిఠాపురం ద్విచక్ర వాహనంపై వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాము.

మట్ల శివ లక్ష్మి
W/o. సత్తిబాబు, డోర్ నెం. 2-76,
చేబ్రోలు, గొల్లప్రోలు మండలం
కాకినాడ జిల్లా, సెల్: 8639082788

పురపాలక సంఘ కార్యాలయము, కొవ్వూరు

ఆర్.ఓ.సి. నెం. 5(5)/2025/ఇ1 — తేది.31-05-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ షార్టు టెండరు నోటీసు

కొవ్వూరు కోర్టు ఆవరణలో మొత్తము రూ. 22.47 లక్షల విలువ గల అంచనాలతో టాయిలెట్స్ నిర్మించు పనిని అత్యవసరముగా చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.31-05-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.09-06-2025న సాయంత్రం గం॥ 4.00 లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.09-06-2025న సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.09-06-2025న సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్
కొవ్వూరు పురపాలక సంఘము

ప్రభుత్వ ఆర్భాటాలతో విద్యార్థులకు నష్టం

ప్రజాశక్తి-కాకినాడ

పదో తరగతి పరీక్షల మూల్యాంకనంలో ప్రభుత్వం ఆర్భాటాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, ఉపాధ్యాయులను బాధ్యులను చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.శ్రీకాంత్, ఎం.గంగాసూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్కరణల పేరుతో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 7 రోజుల్లో 10వ తరగతి పరీక్ష ఫలితాలు ఇచ్చారని విద్యా శాఖ మంత్రి ఆర్భాటం చేస్తున్నారన్నారని, ఎవరి ప్రయోజనాల కోసం ఇంత హడావిడిగా ఫలితాలు ఇవ్వాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఇంటర్ తరగతులను హడావిడిగా ప్రారంభించి కార్పోరేట్లకు కొమ్ముకాయడమే కోసమే ఈ చర్యలు తీసుకోవడమని తప్పు పట్టారు. ప్రభుత్వం లోపాలను ఉపాధ్యాయుల మీదకు నెట్టివేయడం ఎంతవరకూ సమంజసం అని ప్రశ్నించారు. 15 రోజుల మూల్యాంకనం చేసి ఫలితాలు ఇవ్వాల్సింది పోయి హడావిడిగా ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకొచ్చి వారం రోజుల్లోనే ఫలితాలు ఇవ్వడం గొప్పలకు పోవడం కాదా అని ప్రశ్నించారు. భాదిత విద్యార్థులకు ప్రభుత్వం ఏవిధమైన న్యాయం చేస్తుందో స్పష్టం చేయాలన్నారు.

IN THE HON'BLE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 450/2024 in O.S.246/2011

Between:
Allada Saraswathi @ Polamarasetti Saraswathi & another ...Petitioners/Plaintiffs
And:
Allada Seetha & others ...Respondents/Defendants

NOTICE

To,
R-3: Challa Padmavathi, W/o. Sudhakar, Hindu, aged 62 years, Housewife, R/at P & T Colony, Rajahmundry, East Godavari District
R-4: Nakkina Varalakshmi, W/o. Sivakumar, Hindu, aged 48 years, Housewife, R/at. Ranasthalam, Srikakulam.

Please take notice that the above named petitioners/plaintiffs has instituted the above I.A. against both of you and the Hon'ble Court was pleased to order notice to R-3 & R-4 and the matter stands posted to **18-06-2025** for your appearance on that day **10:30 A.M.** you should appear before the afore said Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
G. PRASADA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 9248544949.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 9/2023

Between:
MCV Vehicle Finance, rep. by its Manager, S.Shyamalarao ...*Plaintiff*
AND
D-1: Koripalli @ Vipparthi Leela Rani, W/o. Vipparthi Manikantababu, D/o. Nageswara Rao, D.No. 43-4-11, Churchpeta, Rajahmundry - 533101, East Godavari District.
D-2: Vipparthi Manikantababu, S/o. Chitti Ramarao, D.No. 17-162, Gollapeta, Industrial Dowlaiswaram, Rajahmundry Rural - 533 124, East Godavari District.
D-3: Katta Narayana Kumar, S/o. Nageswara Rao, D.No. 5-59/E, 1st Street, Babanagar, Aava Road, Rajahmundry Urban - 533101, East Godavari District.
...1, 2, 3rd Defendants

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-6-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎ.రాజీవ్ రత్నం**
31-5-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 10/2023

Between:
MCV Vehicle Finance, rep. by its Manager, S.Shyamalarao ...*Plaintiff*
Chikkala Pavan Kumar and Others ...*Defendants*

D-1: Chikkala Pavan Kumar, S/o. Govind, D.No. 17-22/1-26, Aademmadibba, Subbarayapuram, Rajahmundry 533101, East Godavari District.
...1st Defendant

పై నెంబరు దావాలో 1 ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-6-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎ.రాజీవ్ రత్నం**
31-5-2025 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the IV Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 924/2024

Between:
Bank of India, Jawahar Street, Kakinada, rep. by its (Duly constituted Attorney) Chief Manager ...*Plaintiff*
AND
Beere Baby Saroja and Others ...*Defendants*

To:
D-1: Beera Baby Saroja, W/o. Beera Sudhakar, President, D.No. 58-11-33/1, Saivani Mahila Swashakti Sangham, Bodduvari Street, Jagannaickpur, Kakinada.
D-2: Beera Sangeetha, D/o. Beera Raju, Secretary, D.No. 58-11-33/1, Saivani Mahila Swashakti Sangham, Bodduvari Street, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-3: Barri Priyanka, D/o. Barri Sankara Rao, Member, D.No. 58-10-2, Near Krishna Temple, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-4: Beera Sukanya, D/o. Beera Sudhakar, Member, D.No. 58-11-33/1, Bodduvari Street, Jagannaickpur, Kakinada.
D-5: Barri Tulasibai, W/o. Hariswamy, Member, D.No. 58-11-6, Bhupathi vari Street, Jagannaickpur, Kakinada.
D-6: Barri Tulasi Devi, W/o. Barri Sankara Rao, Member, D.No. 58-10-2, Near Krishna Temple, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-8: Vipparthi Sailu, W/o. Kanth Kiran, Member, D.No. 58-11-30/A, Bhupathivari Street, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-9: Badeti Eswaramma, W/o. Nookaraju, Member, D.No. 58-3-12, Pendurti vari Street, Jagannaickpur, Kakinada.
D-10: Rachuri Chitti, D/o. Rachuri Apparao, Member, D.No. 37-6-46, Near Udipi Lodge, Tilak Street, Kakinada.

వాది బ్యాంకు వారికి రావలసిన బాకీ నిమిత్తం ప్రతివాదులైన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 17-06-2025వ తేదీకి వాయిదా వేసినారు.** మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరచు కొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Md.IMAM MOHIDDIN
Advocate, Kakinada
Cell: 98481 92759

Before the Hon'ble District Consumer Commission II Rajamahendravaram, Andhra Pradesh
I.A. No. 141/2025 in C.C. No. 30/2025

Between:
O. Mahalakshmi, S/o Veerraju, Hindu aged years, Occ: Asst public prosecutor R/o: Sravanthi Apartment, Prakash nagar, and Rajamahendravaram -533101.
...PETITIONER/COMPLAINANT
AND
M/S. think and learn Pvt Ltd, being rep. by its directors and Others
...Respondents/ Opposite Parties
6. BYJU'S Tuition Centre - Rajahmundry, Rep by its manager, C/o 36-12-4, Sabbarapu, Guttulavari St, Innespeta, Rajamahendravaram, Andhra Pradesh 533101.
...6th Respondent/ Opposite Parties

NOTICE

Please take notice that the above petitioner filed the above against you and you are hereby summoned to appear in this Commission in person or by a pleader **on the 05-06-2025 at 10.30 A.M.** to answer the same with out fail other wise the Hon'ble Commission will pass the orders against you.

By Commission Order
A.SAI KIRAN KUMAR
Advocate, Rajahmundry
Rajahmundry E.G.Dist., A.P.
27-5-2025 Cell: 9703331555